ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేది: 02.07.2026 సమయం: 18.10 గంటలు

ముఖ్యాంశాలు

1. రాష్ట్ర సచివాలయంలో తొలి కాగిత రహిత మంత్రివర్గ సమావేశం జరుగుతోంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన జరుగుతున్న ఈ సమావేశంలో పలువురు మంత్రులు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

2. సంక్షేమ హాస్టళ్లలో అవినీతి ఆరోపణలపై కాంగ్రెస్ మంత్రులు , బీఆర్ఎస్ నేతల మధ్య హైదరాబాద్ లో ఈరోజు వాగ్వాదాలు చోటు చేసుకున్నాయి.

3. ప్రతిపక్షాన్ని చర్చకు రమ్మని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి జూపల్లి కృష్ణారావులు చర్చలకు రాలేదని , బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు తారకరామారావు ఆరోపించారు.

4. CURE పథకం కింద లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో టెండర్లను ఆహ్వానిస్తుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.

**CABINET:**

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన సచివాలయంలో జరిగిన తెలంగాణ రాష్ట్ర తొలి డిజిటల్ – కాగిత రహిత మంత్రివర్గ సమావేశంలో ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి , పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , సీతక్క, అడ్లూరి

లక్ష్మణ్ పాల్గొన్నారు. ఈ ఉన్నత స్థాయి సమావేశానికి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, ముఖ్యమంత్రి సలహాదారు కె. రామకృష్ణారావు కూడా హాజరయ్యారు.

**DESK**

**CLASH:**

కాంగ్రెస్ మంత్రులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల మధ్య ఘర్షణల కారణంగా హైదరాబాద్‌లో రాజకీయ ఉద్రిక్తతలు పెరిగాయి. సంక్షేమ హాస్టళ్లలో అవినీతి ఆరోపణలపై ఇరు పార్టీల నాయకుల మధ్య వాగ్వాదాలు చేసుకున్నాయి . మంత్రులు పొన్నం ప్రభాకర్ , అడ్లూరి లక్ష్మణ్ , మహమ్మద్ అజారుద్దీన్ గన్ పార్క్ వద్దకు చేరుకొని , నాలుగు శాఖలలో కొనుగోళ్ల ప్రక్రియ పూర్తిగా పారదర్శకంగా ఉందని స్పష్టం చేస్తూ , ప్రతిపక్షాల ఆరోపణలను నిరాధారమైనవిగా కొట్టిపారేశారు. మరోవైపు , బీఆర్ఎస్ నాయకులు కే.టీ. రామారావు , టి. హరీష్ రావు తెలంగాణ భవన్‌లో సమావేశమై , రాష్ట్రంలో పెరుగుతున్న అప్పులు , ప్రభుత్వ అవినీతిపై చర్చకు సిద్ధమయ్యారు. గన్ పార్క్ కు వెళ్లకుండా హరీష్ రావును పోలీసులు అడ్డుకోవడంతో నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయి. బీఆర్ఎస్ కార్యకర్తలకు , పోలీసులకు మధ్య తీవ్ర వాగ్వాదం , తోపులాట జరిగిన అనంతరం , భద్రతా వలయాన్ని ఛేదించుకుని కాలినడన వెళ్లేందుకు ప్రయత్నించిన హరీష్ రావుతో పాటు పలువురు ప్రతిపక్ష నాయకులను పోలీసులు అరెస్టు చేశారు

**PTC, HYD**

**KTR:**

ప్రతిపక్షాన్ని చర్చకు రమ్మని సవాలు చేసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రి జూపల్లి కృష్ణారావులు చర్చలకు రాలేదని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కే తారకరామారావు ఆరోపించారు. బీఆర్ఎస్ నాయకులు తెలంగాణ భవన్‌లో వేచి ఉన్నారని , కానీ మంత్రులు హాజరు కాలేదని రామారావు పేర్కొన్నారు. చర్చ కోసం గన్ పార్క్ కు వెళ్లేందుకు ప్రయత్నించిన బీఆర్ఎస్ నాయకుడు హరీష్ రావును , బిఆర్ఎస్ కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు.

**PTC, HYD**

**JUPALLY:**

బీఆర్ఎస్ పరిపాలనలో కోట్ల రూపాయల అప్పులు, బకాయి బిల్లుల రూపంలో మొత్తం ఆర్థిక భారాన్ని మిగిల్చిందని మంత్రి జూపల్లి కృష్ణారావు ఆరోపించారు. గన్ పార్క్ అమరవీరుల స్మారక చిహ్నం వద్ద ఈ గణాంకాలను తెలియపరుస్తూ , ఉద్యోగులకు, విద్యుత్ కొనుగోళ్లకు సంబంధించి వేల కోట్ల రూపాయలు బకాయిల రూపంలో ఉన్నాయని జూపల్లి పేర్కొన్నారు. తన లెక్కలు తప్పని రుజువు చేస్తే రాజీనామా చేస్తానని చెబుతూ , మంత్రి బీఆర్ఎస్ నాయకత్వానికి బహిరంగ చర్చకు సవాలు విసిరారు.

**PTC, HYD**

**RAGHUNANDAN RAO:**

రామచంద్రాపురం సమీపంలోని బండ్లగూడ ప్రాంతాన్ని సందర్శించి , పటాన్‌చెరు రైల్వే ట్రాక్ వెంట ఉన్న రైల్వే స్థలంలో నివసిస్తూ ఖాళీ చేయాలని నోటీసులు అందుకున్న పేద కుటుంబాలకు మెదక్ ఎంపీ రఘునందన్ రావు మద్దతుగా నిలిచారు. అక్కడ జరిగిన నిర్మాణాల అక్రమ స్వభావాన్ని అంగీకరిస్తూనే , స్థానికులకు ఎలాంటి నష్టం జరగకుండా ఉండేందుకు మానవతా దృక్పథంతో క్షేత్రస్థాయి పరిశీలన చేయాలని రైల్వే అధికారులను కోరారు.

**MDK**

**STARTUP:**

హైదరాబాద్‌కు చెందిన బయోటెక్నాలజీ అంకుర పరిశ్రమ అక్యుబయోసిస్ ప్రైవేట్ లిమిటెడ్ , BRIC-CDFD టెక్నాలజీ ఇంక్యుబేటర్‌లో నెలకొని ఉన్న ఈ సంస్థ , ఆటోఇమ్యూన్ వ్యాధులు, చర్మ రుగ్మతలు దీర్ఘకాలిక గాయాలకు చేసే చికిత్స విధానాలను మెరుగుపరచడానికి కృత్రిమ మేధ, నానోటెక్నాలజీలను వినియోగిస్తోంది. సోరియాసిస్ , డెర్మటైటిస్ కోసం BOCUGL, డయాబెటిక్ ఫుట్ అల్సర్ల కోసం AZBECO అనే పేటెంట్ పొందిన రెండు టాపికల్ ఫార్ములేషన్లను ఈ కంపెనీ , ఆయుష్ ప్రమాణాలకు అనుగుణంగా బహిరంగ మార్కెట్లోకి విడుదల చేసింది.

**DESK**

**BANDI:**

కాంగ్రెస్, బిఆర్ఎస్ రెండు పార్టీల నాయకులు పైకి కొట్లాడుకుంటున్నట్లు నటిస్తున్నా , లోపల కుమ్మక్కయ్యాయని కేంద్ర మంత్రి బండి సంజయ్ విమర్శించారు. ఇరువురు నేతల సవాళ్లపై మంత్రి స్పందిస్తూ... గురుకుల టెండర్లు, రాష్ట్ర అప్పులు, మోదీ ప్రభుత్వం కేటాయించిన కేంద్ర నిధులపై చర్చించడానికి తేదీ, సమయం, వేదికను నిర్ణయించడానికి బి.జె.పి. సిద్ధంగా ఉందని, ఇరు పార్టీలు రావాలని సవాలు విసిరారు.

**PTC, HYD**

**PONGULETI:**

బీఆర్ఎస్ పార్టీ దుం దుడుకుగా వ్యవహరించడాన్ని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. ఆ పార్టీ బెదిరింపులకు కాంగ్రెస్ ప్రభుత్వం లొంగదని ఆయన స్పష్టం చేశారు. తిరిగి అధికారంలోకి వస్తామనే భ్రమలో ఉంటూ , తమపైన ఉన్న అవినీతి ఆరోపణలను ప్రస్తుత ప్రభుత్వంపై మోపడానికి ప్రయత్నిస్తున్న ప్రతిపక్ష నాయకులను మంత్రి పొంగులేటి విమర్శించారు. మంత్రులతో బహిరంగ చర్చకు దిగకుండా బీఆర్ఎస్ నాయకులు పారిపోయారని, వారి వ్యవహార శైలి ఈ విధంగానే కొనసాగితే ప్రతిపక్ష హోదాను కూడా కోల్పోతారని పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి హెచ్చరించారు.

**PTC, HYD**

**INDIRAMMA HOUSES:**

ఇన్నర్ రింగ్ రోడ్డుకు నిర్మాణానికి కావాల్సిన భూసేకరణ త్వరలో పూర్తి కానుండటంతో, CURE పథకం కింద ఆ రోడ్డుకు ఇరుప్రక్కల లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో టెండర్లను ఆహ్వానిస్తుందని గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ప్రకటించారు. గోషామహల్‌లో జరిగిన ఒక డబుల్ బెడ్రూమ్ ఇంటి పట్టాల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ ... పేదల కుటుంబాలను నగర శివార్లకు తరలించడం కాకుండా , వారి పని ప్రదేశాలకు సమీపంలోనే గృహవసతి కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఉద్ఘాటించారు.

**PTC, HYD**

**PONNAM-BUS STAND:**

రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ జూలై 8న కొత్త బస్ స్టాండ్‌కు శంకుస్థాపన చేయనున్నారని నాగూర్ కర్నూల్ శాసనసభ్యుడు కుచుకుళ్ళ రాజేష్ రెడ్డి ప్రకటించారు. జిల్లా కేంద్రంలోని బస్ డిపో సమీపంలో నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే , ఈ ప్రాజెక్టుకు ప్రభుత్వం 12 కోట్ల రూపాయలు మంజూరు చేసిందని తెలిపారు.

**PTC, NGKL**

**యూరియా పంపిణీ**

సిద్దిపేట జిల్లా చేర్యాల మండలంలో యూరియా పంపిణీలో అక్రమాలకు పాల్పడిన ఫెర్టిలైజర్ డీలర్‌పై క్రిమినల్ కేసు నమోదు చేసి , అరెస్ట్ చేయడంతో పాటు అతని లైసెన్స్ ను రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. హైమావతి తెలిపారు. ఈ-పాస్ మిషన్ ద్వారా పొందిన 6,429 యూరియా బస్తాలను ధృవీకరించకుండా , నిబంధనలకు విరుద్ధంగా విక్రయించినట్లు విచారణలో తేలింది.

పిటిసి, సిద్దిపేట

**జనగామ జిల్లా కలెక్టర్**

ఓటర్ల జాబితాల ప్రత్యేక సారాంశ సవరణను ఎన్నికల సంఘం మార్గదర్శకాలకు కచ్చితంగా అనుగుణంగా నిర్వహించాలని జనగా మ జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా అధికారులను ఆదేశించారు. పాలకుర్తిలో క్షేత్రస్థాయి గణన ప్రక్రియను పరిశీలించిన ఆయన , తప్పులు లేకుండా డేటా ఎంట్రీని చేయటం కోసం , ఇంటింటి సర్వేల సమయంలో బూత్ స్థాయి అధికారులు నేరుగా BLO యాప్‌ను ఉపయోగించాలని ఆదేశించారు. సకాలంలో పూర్తి చేసేందుకు కుటుంబ మ్యాపింగ్ ఫారం నమోదుపై సమగ్ర సాంకేతిక శిక్షణ అందించాలని ఆయన తహసీల్దార్‌ను ఆదేశించారు.

పిటిసి, జనగామ

**సీఎం పర్యటన ఏర్పాట్లు**

నాగర్ కర్నూల్ జిల్లా , ఉరుకొండపేటలోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయాన్ని ఈనెల 4వ తేదీన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సందర్శించనున్నారు. ఈ నేపథ్యంలో జిల్లా కలెక్టర్ హేమంత కేశవ్ పాటిల్ , ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అధికారులతో కలిసి ఆలయంలో జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. ముఖ్యమంత్రి రాక నేపథ్యంలో భద్రతకు, భక్తుల రాకపోకలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

**పిటిసి, నాగర్ కర్నూల్**

**హెల్ప్‌డెస్క్**

SIR ప్రక్రియకి సంబంధించిన సందేహాల నివృత్తి కోసం భద్రాచలం సబ్ కలెక్టర్ కార్యాలయంలో హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు భద్రాచలం సబ్ కలెక్టర్ మృనాల్ శ్రేష్ట ఒక ప్రకటనలో తెలిపారు. ఓటర్ల జాబితా సవరణ, ఓటరు నమోదు, తదితర అంశాలపై సందేహాలు ఉన్నవారు 90140 49749 నంబర్‌కు ఫోన్ చేసి సమాచారం పొందవచ్చని సూచించారు.

**పీటీసీ- భద్రాద్రి కొత్తగూడెం**

**రాజన్న సిరిసిల్ల**

రాజన్న సిరిసిల్ల జిల్లాను ఆరోగ్య సేవల్లో అగ్రస్థానంలో నిలపాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి డాక్టర్ ఏంజెలా ఆల్ఫ్రెడ్ సిబ్బందికి పిలుపునిచ్చారు. వేములవాడ పట్టణంలోని బస్తీ దవాఖాన, ఆయుష్మాన్ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ చే శారు. ఈ సందర్భంగా గర్భిణీల నమోదును మొదటి త్రైమాసికంలోనే పూర్తి చేయాలని, సిజేరియన్ల సంఖ్యను తగ్గించి సాధారణ ప్రసవాలపై మహిళల్లో అవగాహన పెంచాలని ఆదేశించారు.

పిటిసి, సిరిసిల్ల

**JOB MELA:**

టామ్‌కామ్ సహకారంతో జిల్లా శిక్షణ  ఉపాధి శాఖ నిర్వహించిన విదేశీ ఉద్యోగ మేళాలో ప్రభుత్వం కల్పించిన ఉపాధి అవకాశాలను వినియోగించుకోవాలని నిజామాబాద్ రూరల్ నియోజకవర్గ  శాసనసభ్యుడు డాక్టర్ ఆర్ భూపతిరెడ్డి యువతను ప్రోత్సహించారు. కాగా ఐదు వేల మందికి పైగా యువకులు హాజరైన ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి , మేయర్ ఉమరాణి,  డైరెక్టర్ కాంతి వెస్లీ సమీక్షించారు.

**PTC, NZB**

**ALL INDIA RADIO : HYDERABAD**
**REGIONAL NEWS BULLETIN 2nd July, 2026**

**MSV:HR (Released at 16:19) PAGE NO: 01**

**PM-JAPAN:**Prime Minister Narendra Modi and his Japanese counterpart Sanae Takaichi held the Annual Summit-level talks in New Delhi to review and strengthen the Special Strategic and Global Partnership between India and Japan. The leaders exchanged several bilateral agreements spanning economic and energy security, pharmaceuticals, defence, and artificial intelligence. They issued a Joint Statement on AI, aiming to combine Japan's precision technology with India's software expertise to accelerate global AI development. Additionally, both nations signed an agreement for their first defence co-development project and launched the India-Japan Bio-gas Initiative to build one thousand biogas and organic fertilizer plants across rural India. Emphasizing a shared commitment to a free and open Indo-Pacific, the leaders highlighted mutual trust and technology partnership as core pillars of their cooperation. NSD 12

**VB G RAM G:** Union Minister for Rural Development and Agriculture & Farmers' Welfare Shivraj Singh Chouhan has said. Union Minister Shivraj Singh Chouhan, along with Andhra Pradesh Chief Minister N. Chandrababu Naidu, today launched the VB-G RAM G Act, 2025 at Mukkavaripalle village in Tirupati district of Andhra Pradesh. Addressing the gathering, Mr. Chouhan said the scheme aims to ensure that no poor labourer remains without work and that every hand gets employment. He thanked Prime Minister Narendra Modi for introducing the scheme and said employment under the programme has been enhanced from 100 days to 125 days. NSD 16

**INDIRAMMA HOUSES:** Telangana Housing Minister Ponguleti Srinivas Reddy announced that the state government will soon invite tenders for constructing one lakh Indiramma houses along the Inner Ring Road under CURE, with land acquisition finishing shortly. Speaking at a double-bedroom house patta

distribution event in Goshamahal, the Minister emphasized that the Congress government aims to provide housing for every poor family near their workplaces rather than shifting them to city outskirts. He noted that nineteen constituencies will initially build up to 1,000 pilot houses, affirming the government's commitment to welfare over corruption. PTC/HYD 9



**PONGULETI:** Strongly condemning the BRS party's aggressive behavior, Telangana Revenue Minister Ponguleti Srinivas Reddy stated that the Congress government will not be intimidated. He criticized opposition leaders for living in a delusion of returning to power while attempting to deflect their past corruption onto the current administration. Reddy added that BRS leaders fled instead of facing the ministers for an open debate and warned that their persistent misconduct would cost them their opposition status. PTC/HYD 7

**CLASH:** Political tensions escalated in Hyderabad as Congress ministers and BRS leaders clashed over corruption allegations in welfare hostels. Ministers Ponnam Prabhakar, Adluri Laxman, and Mohammad Azharuddin gathered at Gun Park, asserting that the procurement process across four departments was entirely transparent, and dismissed opposition claims as baseless lies. Meanwhile, BRS leaders K. T. Rama Rao and T. Harish Rao mobilized at Telangana Bhavan, preparing to debate the state's escalating debts alongside government corruption. High drama unfolded when police barricaded Harish Rao from proceeding to Gun Park. Following intense arguments and physical shoving between BRS activists and law enforcement, police arrested Harish Rao and several opposition leaders as they attempted to break through the security cordon on foot. PTC/HYD 11

**JUPALLY:** Telangana Minister Jupally Krishna Rao revealed that the previous BRS administration left a total financial burden of ₹8,21,651 crore in debts and pending bills. Presenting the figures at the Gun Park Martyrs Memorial, he noted that direct state liabilities jumped from ₹84,268 crore in 2014 to ₹5,16,881 crore by late 2023, alongside billions in pending employee and power dues. Rao challenged BRS leadership to a public debate, offering to resign if his calculations were proven wrong. PTC/HYD 6

**KTR:** BRS Working President K. T. Rama Rao strongly criticized Chief Minister Revanth Reddy and Minister Jupally Krishna Rao, accusing them of fleeing after challenging the opposition to a debate. Rama Rao stated that BRS leaders waited at Telangana Bhavan, but the ministers failed to show up. He condemned the police

for arresting BRS leader T. Harish Rao and others as they attempted to proceed to Gun Park for the discussion. PTC/HYD 6



**BANDI:** Union Minister of State for Home Affairs Bandi Sanjay Kumar strongly criticized the Congress and BRS, comparing their ongoing political feud to a rehearsed Big Boss reality show. He remarked that both parties deserve an Oscar for their competitive acting and falsehoods. Challenging both sides, Sanjay stated that the BJP is ready to set the date, time, and venue to debate Gurukul tenders, state debts, and central funds allocated by the Modi government. PTC/ HYD 7

**JOB MELA:**Nizamabad Rural MLA Dr. R. Bhupathi Reddy encouraged the youth to utilize government-provided employment opportunities during a foreign job mela organized by the District Training and Employment Department in collaboration with TOMCOM. Attended by over five thousand youths, the event was reviewed by District Collector Ila Tripathi, Mayor Umarani, and Director Kanthi Wesley. Reddy, who distributed appointment letters, highlighted government initiatives for youth skill development and a welfare policy for Gulf workers. PTC/NZB 8

**PONNAM – BUS STAND:** Nagarkurnool MLA Kuchukulla Rajesh Reddy announced that State Transport Minister Ponnam Prabhakar will lay the foundation stone for a new bus stand on July 8. Inspecting the construction site near the district headquarters' bus depot, the MLA stated that the government has sanctioned ₹12 crore for the project. He emphasized that the new terminal will provide modern amenities to passengers and significantly improve the regional transport system. PTC/ NGKL 7

**STARTUP:** Hyderabad-based biotechnology startup Acubiosys Private Limited, incubated at the BRIC-CDFD Technology Incubator, is utilizing artificial intelligence and nanotechnology to advance treatments for autoimmune diseases, skin disorders, and chronic wounds. The company has commercialized two patented, AYUSH-compliant topical formulations: BOCUGL for psoriasis and dermatitis, and AZBECO for diabetic foot ulcers. Having filed patent applications across India, China, and the United States, Acubiosys is now leveraging its AI-driven platforms to discover next-generation precision medicines. DESK 8

**RAGHUNANDAN RAO:** Medak MP Raghunandan Rao visited Bandlaguda near Ramachandrapuram to support poor families residing on railway land along the Patancheru track who faced eviction notices. While acknowledging the illegality of the constructions, Rao urged railway officials to inspect the site compassionately to prevent loss to locals. He further directed officials to take immediate legal action against an influential private individual who illegally encroached on the railway station property. PTC/MDK/Desk 7

**CABINET:**The first paperless Cabinet meeting, chaired by Chief Minister Revanth Reddy, commenced at the Secretariat. The high-level meeting was attended by Deputy Chief Minister Mallu Bhatti Vikramarka, alongside State Ministers Uttam Kumar Reddy, Ponnam Prabhakar, Ponguleti Srinivas Reddy, Seethakka, and Adluri Laxman. Chief Secretary Sanjay Jaju and Chief Ministerial Advisor K. Ramakrishna Rao were also present at the session.

**WANAPARTY:** Telangana State Election Commissioner Rani Kumudini, accompanied by her family, visited the Sri Ranganayaka Swamy Temple in Srirangapuram, Wanaparthy district, on Thursday. Wanaparthy District Collector Adarsh Surabhi and Additional Collector Vinod Kumar welcomed her with plant saplings before temple priests conducted traditional rituals. After performing special prayers, the Election Commissioner toured the temple premises and inspected the historical photographs and artifacts displayed at the onsite museum.

**MEDAK:** Medak District Collector Pratima Singh announced the successful completion of a record-breaking paddy procurement season. Collecting 4,28,361 metric tons from 1,01,752 farmers across 533 centers between April 8 and June 27, the district recorded an increase of 1.08 lakh metric tons compared to previous seasons. Singh noted that ₹1005.66 crore was directly credited into farmers' accounts, crediting media feedback for facilitating smooth operations alongside key district administrative officials. PTC/MDK



**JANGAON:** Jangaon District Collector Sandeep Kumar Jha directed officials to conduct the Special Summary Revision of voter lists strictly in accordance with Election Commission guidelines. Inspecting the field-level enumeration process in

Palakurthi, he instructed Booth Level Officers to use the BLO app directly during their door-to-door surveys to ensure error-free data entry. He ordered the Tehsildar to provide comprehensive technical training on family mapping and form registration to guarantee timely completion. PTC/JGN

**HEADLINES**

1. India-Japan Ties Strengthen as PM Modi and Japanese PM Sanae Takaichi Hold Annual Strategic Summit in New Delhi
2. Telangana CM Revanth Reddy Chairs State's First Paperless Cabinet Meeting at Secretariat
3. Political Tensions Soar in Hyderabad as Congress Ministers and BRS Leaders Clash Over Hostel Corruption Claims
4. Telangana to Invite Tenders Soon for One Lakh Indiramma Houses Under CURE: Minister Ponguleti

**ORDER**

PM JAPAN – CABINET –- JUPALLY – VB G RAM G – RAGHNANDAN ROA - STARTUP -

**BREAK**

CLASH – KTR – PONGULETI - INDIRAMMA HOUSES - JOB MELA – BUS STAND - MEDAK – JANGAON – WANPARTY - OTHER ITEMS IF ANY…